ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న ప్రజాజ్యోతి జాతీయ దినపత్రికకు నిజామాబాద్ జిల్లావ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

సంప్రదించవలసిన నెంబర్లు
9493175631, 9908327950
7989694528, 9440231967

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
నిజామాబాద్
శుక్రవారం, 28, జూన్ 2024
3 పేజీలు

# అక్రమార్కులకు అడ్డుపడేనా..?



2లో...

## బి.ఆర్.ఎస్. పోరాటంతో అక్రమ ఇసుక రవాణా అక్రమ ఇసుక డంపులు ఆగిన ఇసుక దందా !

మోర్తాడ్ జూన్ 27, ప్రజా జ్యోతి ప్రతినిధి

అధికారులకు వినతి పత్రాలు ఇస్తేనే కదులుతారా? అన్న వాదనలు వినిపిస్తున్నాయి.. అధికార అండతో రెచ్చిపోయిన కాంగ్రెస్ నాయకులను నిలువరించిన బి.ఆర్.ఎస్. శ్రేణులు ఫలించిన మండల, జిల్లా స్థాయిల్లో చేసిన పోరాటాలు, ఫిర్యాదులు జిల్లా యంత్రాంగం కదిలి సునీల్ రెడ్డి ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపేలా చేసిన బాల్కొండ బి.ఆర్.ఎస్. నాయకులు ఇసుక దోపిడీ పై కథనాలు రాసి, బి.ఆర్.ఎస్. పోరాటానికి మద్దతుగా నిలిచిన పాత్రికేయులకు ధన్యవాదాలు.



# రూ. కోటి మాయం.. చర్యలు శూన్యం

## మళ్లీ విచారణకు డీసీవో ఆదేశాలు...
## మాక్లూర్ సోసైటీలో అక్రమార్కుల రాజ్యం
## హైకోర్టు ఉత్తర్వులు బుట్టదాఖలు
## కలెక్టర్‌నే బురడీ కొట్టించిన వైనం
## నిబంధనాలకు విర్గుదంగా సీఈవో విధులు నిర్వహణ
## అ సీఈవో పనితీరుపై అన్ని అనుమానాలు
## విచారణలో తెలిన రూ. 42.37 లక్షలు
## అయిన అక్కడికే డిప్యూటేషన్
## అధికారుల తీరుపై ఆరోపణలు ఏన్నో...

2లో...

నిజామాబాద్,ప్రతినిధి,ప్రజాజ్యోతి

దొంగనే దొంగ దొంగ అని అరిచినట్లు ఉంది మాక్లూర్ సోసైటీలో పరిస్థితి. అందిన కాడికి దొచుకున్న వారే ఇప్పుడు సోసైటీలో దొంగలు పడ్డారు విచారణ చేయాలని చెప్పడం విచిత్రం. ఏకంగా 2007 నుంచి 2021 వరకు పని చేసిన వారు పాల్పడిన అవినీతి అక్రమాల లెక్కలు తెలకముందే 2022 నుంచి 24 వరకు జరిగిన లెక్కల్లో కోట్ల రూపాయాల అవినీతి జరిగిందని విచారణ చేయాలని నోటీసులు ఇపించడం హాస్యస్పదంగా ఉంది. అప్పటికే అయా 2019 నుంచి పని చేసిన వారికి నోటీసులు జారీ చేసి విచారణ చేసి డీసీవోకు నివేదిక ఇచ్చారు. ఈ నివేదిక ఇచ్చి కూడా రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న అ నివేదిక ఫైల్‌ను దుమ్ము దూలపడం లేదు. కానీ ఇంత వరకు దాని మీద చర్యలు తీసుకోలేదు.

# కోటి రూపాయాలు మాయం.. చర్యలు శూన్యం



మొదటి పేజీ తరువాయి

కానీ ఇప్పుడు గగ్గోలు పెడుతూ సోసైటీ అంతా నష్టపోయిందని హంగామా చేస్తున్నారు. ఆర్మూర్ నియోజక వర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకుడి అండతో జిల్లా కలెక్టర్‌కు సైతం తప్పుడు సమాచారం ఇచ్చి మరోసారి విచారణకు అదేశించారు. అంతకు ముందు జరిగిన విచారణపై ఇంత వరకు ఏలాంటి చర్యలు తీసుకోలేదు. కానీ మరోసారి విచారణ చేయడం అంటే దీని వెనక ఉన్న రహస్యం ఏమిటనేది సాక్షాత్తు జిల్లా కో ఆపరేటివ్ శాఖ అధికారులకే తెలియాలి. ఇదంతా హంగామా వెనక సోసైటీ ఉద్యోగి కీలకంగా వ్యవహారిస్తు అధికారులకే తప్పుడు సమాచారం ఇప్పిస్తు పాత విచారణ నివేదికలను తుంగలో తోక్కె ప్రయత్నం చేస్తున్నారు.దీని వెనక అక్కడే తన పదవిని కొనసాగించేందుకు కుట్ర చేస్తున్నారనేది ప్రచారం జరుగుతుంది.

**గత విచారణ నివేదిక ఇది...** 2024 ఫిబ్రవరిలో సోసైటీ యాక్టు 1964 సెక్షన్ 60 ప్రకారం షోకాజ్ నోటీసులు జారీ చేసారు. ఆర్‌సీ.నెం. 2753/2021%-%సి, తేది. 24. 02. 2024 ప్రకారం డీసీవో కార్యాలయం నుంచి ఈ నోటీసులు జారీ అయ్యాయి. మాజీ సీఈవోగా పని చేసిన విష్ణువర్ధన్ పై రూ. 42. 37 లక్షలు దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇది విచారణలో తెలడంతో షోకాజు నోటీసులు జారీ చేసారు. సోసైటీ మాజీ అధ్యక్షులు దయాకర్ 3. 98 లక్షలు, మరో మాజీ అధ్యక్షలు రూ. 6. 87 లక్షలు, మాజీ అధ్యక్షులు రూ. 29. 43 లక్షలు దుర్వినియోగం చేసినట్లు రుజువు అయింది. మాజీ అధ్యక్షురాలు లక్ష్మి కొంత మొత్తం చెల్లించినట్లు ఉన్నారు. ప్రస్తుతం సీఈవోగా పని చేస్తున్న సంతోష్‌పై రూ. 30 వేలు దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. వీటితో పాటు పర్టిల్కెజర్‌లోనూ అవినీతి ఆరోపణలు జరిగినట్లు రుజువు అయింది. ఇలా దాదాపు కోటి రూపాయాలకు పైగా దుర్వినియోగం చేసిన వారిపై విచారణ చేసి నివేదిక ఇచ్చినప్పటికి ఇంత వరకు ఏలాంటి చర్యలు తీసుకోలేదు. ఇదిలా ఉండగానే మరోసారి ఇటీవల రెండు సంవత్సరాల కాలానికి విచారణ చేయాలని డీసీవో నోటీసులు జారీ చేయడం విశేషం.

**ఆయనంటే అంతే...** ఏళ్ల తరబడి ఒకే దగ్గర పని చేయడంతో ఏ విభాగాల్లో ఏంత.? ఏలా.? నోక్కెయాలో తెలియడంతో ఇక అంతులేకుండా అక్రమాలకు పాల్పడ్డారు. దీంతో పలుమార్లు ఫిర్యాదులు రావడంతో విచారణకు ఆదేశించారు. కో ఆపరేటివ్ సోసైటీ యాక్టు చట్టం 1964లోని సెక్షన్ 59 ప్రకారం స్పెషల్ క్యాడర్ డిప్యూటీ రిజిస్ట్రార్, జిల్లా సహకార అధికారి ఆదేశాల మేరకు లేఖ సంఖ్య: 2753/2021%-%సి, తేది. 08. 02. 2022న విచారణ పూర్తి చేసి ఉత్తర్వులు జారీ చేసారు. ఇలా జరిగిన విచారణ ప్రకారం సోసైటీలో పని చేసిన సీఈవో(కార్యదర్శి) హెచ్. విష్ణువర్ధన్ రూ. 42. 50 లక్షల అవినీతి జరిగినట్లు విచారణలో తేలింది. దీంతో టీఎస్‌సిఎస్ చట్టం 1964 సెక్షన్ 60 ప్రకారం షోకాజు నోటీసు కూడా జారీ చేసారు. దీనిపై ఇంత వరకు ఏలాంటి చర్యలు తీసుకోలేదు. వీటితో పాటు బుధవారం సోసైటీ డ్కెరెక్టర్లు డీసీవోకు చేసిన ఫిర్యాదు ప్రకారం 2007లో సంఘ సభ్యుల వాటాధనం లక్షల రూపాయాలు మాయం చేసినట్లు ఆరోపించారు. 2007%-%08లో పంట రుణాలను సభ్యుల నుంచి వసూలు చేసి తన జేబులో వేసుకొని రుణమాఫీలో మాఫీ చూపించడం, బంగారు నగలపై ఇచ్చిన రుణాలను వసూలు చేసి వాటిని రికార్డు చేయకుండానే సభ్యులకు బంగారం నగలు అప్పగించడం. 2013%-%14లో చిక్లీ గ్రామంలో గోదాం నిర్మించకపోయినప్పటికి, నిర్మించినట్లు చూపించి రూ. 7. 58 లక్షలు దుర్వినియోగం చేసారు. 2019%-%20లో ధాన్యం సేకరణ ద్వారా వచ్చిన కమీషన్ రూ. 96 లక్షలు రికార్డుల్లో నమోదు చేయకపోవడం 2019%-%20లో సంఘ సమావేశాలు నిర్వహించకుండానే సంఘం నిర్వహించడం లాంటి ఏన్నో అక్రమాలు జరిగినట్లు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసారు. అయితే ఇప్పటికే వీటన్నింటిపై విచారణ జరిపి రూ. 42. 50 లక్షల అవినీతి చేసినట్లు నివేదించారు.

**మళ్లీ ఇదేం లొల్లి...** మాక్లూర్ సోసైటీలో జరిగిన అక్రమాలపై విచారణ చేసి షోకాజు నోటీసులు జారీ చేసిన పట్టించుకునే నాధుడు లేదు. అక్రమాలకు ఊతం ఇచ్చి చక్రం తిప్పిన వారే మళ్లీ ఫిర్యాదు చేసి విచారణ చేపట్టాలని కోరడం విశేషం. దొంగనే దొంగ దొంగ అని అరిచినట్లు ఉంది. దీంతో జిల్లా కో ఆపరేటివ్ శాఖలో నవ్వి పోదురు గాక నాకేమిటీ సిగ్గు అన్నట్లుగా ఉంది. ఆర్మూర్‌కు చెందిన కాంగ్రెస్ కీలక నేత ఒకరు కలుగజేసుకొని ఈ కొత్త తాతంగానికి తెర లేపినట్లు ప్రచారం జరుగుతుంది. ఈ వ్యవహారంలో రూ. 10 లక్షలు చేతులు మారడంతో గతంలో పని చేసిన సీఈవోకు మాక్లూర్‌లో పట్టం గట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే జరిగితే గతంలో కోటి రూపాయాలకు పైగా మింగిన ఘనులు అంతా తప్పించుకునే ప్రయత్నంలో ఉన్నట్లు తెలుస్తుంది. డీఎల్ఈసీలో మాక్లూర్ సోసైటీలో సంతోష్ సీఈవోగా పని చేస్తుండగా నిజామాబాద్‌లో పని చేస్తున్న సీఈవో విష్ణువర్ధణ్‌కు డీప్యూటేషన్ వేయడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కో ఆపరేటివ్ శాఖ చరిత్రలోనే ఇలా పోస్టింగ్ ఇవ్వడం ఇదే మొదటిది కావడం గమనర్హం.దీంతో అక్కడే పని చేస్తున్న సంతోష్ హైకోర్టును ఆశ్రయించి స్టే తీసుకువచ్చారు. కానీ జిల్లా కో ఆపరేటివ్ అధికారి మాత్రం కోర్టు ఉత్తర్వులను అమలు చేయకపోవడం విచిత్రంగా ఉంది. కానీ డిప్యూటేషన్‌పై వచ్చిన సీఈవో మాత్రం దర్జాగా కోర్టు ఉత్తర్వులను భేఖాతరు చేస్తు విధులు నిర్వహించడంతో అ శాఖ అధికారులే నివ్వెరపోతున్నారు.అక్కడ పని చేస్తున్న సీఈవో బాధ్యతలు అప్పగించకపోయిన కొత్త క్యాష్ బుక్కులు తీసుకొని విధులు నిర్వహించడంతో స్థానిక రైతులు సైతం ముక్కున వేలేసుకుంటున్నారు.

**కలెక్టర్‌కే బురడీ...** అసలు నిజాలు బయటకు రాకుండా ఉండేందుకు కొత్త పోకడలను చూపిస్తున్నారు. దీని కోసం ఏకంగా జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంత్‌ను బురడీ కొట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.ఇప్పటికే సూసైటీలో జరిగిన అవినీతి అక్రమాలు జరిగినప్పటికి ఇంత వరకు చర్యలు చేపట్టలేదు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ నేతను మద్యవర్తిగా పెట్టి కలెక్టర్‌కు తప్పుడు సమాచారం ఇచ్చి మరోసారి విచారణ చేయించేలా చర్యలు చేపట్టారు. దీంతో సోసైటీ సిబ్బంది, రైతులు సైతం నివ్వెరపోతున్నారు. కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంత్ కలుగజేసుకుంటే గానీ అసలు సూత్రదారులు బయట పడేలా కనిపించడం లేదు.చూద్దాం చివరకు ఏం చేస్తారో మరి.

# రికార్డులలో తప్పనిసరిగా నమోదు చేయాలి

## సమావేశంలో మాట్లాడుతున్న సూపర్వైజర్

**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 27**

గర్భిణీ, బాలింతల మరియు అంగన్వాడి చిన్నారుల యొక్క వివరాలను రికార్డులలో తప్పనిసరిగా నమోదు చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీలరాణి సూచించారు. గురువారం రెంజల్ మండల కేంద్రంలో అంగన్వాడి కేంద్రాల్లో మండల స్థాయి కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ బాలింతలకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులు నమోదు చేయాలని, అంగన్వాడీ లోని చిన్నారుల బరువు కొలతలతో పాటు వారికి అందించే పోషకహారాలను వివరాలను కూడా నమోదు చేయాలన్నారు. అంగన్వాడి పసర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ట్రీ గాడ్ ల పర్యవేక్షణ ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో మండల స్థాయి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# అక్రమార్కులకు అడ్డుపడేనా?

మొదటి పేజీ తరువాయి



అధికార అండతో రెచ్చిపోయిన కాంగ్రెస్ నాయకులను నిలువరించిన బి. ఆర్. ఎస్. శ్రేణులు ఫలించిన మండల, జిల్లా స్థాయిల్లో చేసిన పోరాటాలు, ఫిర్యాదులు జిల్లా యంత్రాంగం కదిలి సునీల్ రెడ్డి ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపేలా చేసిన బాల్కొండ బి. ఆర్. ఎస్. నాయకులు ఇసుక దోపిడీ పై కథనాలు రాసి, బి. ఆర్. ఎస్. పోరాటానికి మద్దతుగా నిలిచిన పాత్రికేయులకు ధన్యవాదాలు. – బాల్కొండ బి. ఆర్. ఎస్. పార్టీ బాల్కొండ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ సునీల్ రెడ్డి అండదండలతో ఆయన అనుచరులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డగోలుగా అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణా ఇసుక డంప్ లను అధికారులు సీజ్ చేశారు. గత కొన్ని రోజులుగా బాల్కొండ నియోజకవర్గంలో బి. ఆర్. ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇసుక అక్రమ రవాణా పై పోరాటం చేసింది. నిరసన కార్యక్రమాలతో పాటు మండల స్థాయిలో అధికారులకు వినతి పత్రాలు ఇచ్చారు బి. ఆర్. ఎస్. శ్రేణులు. అయినా ఇసుక అక్రమ రవాణా అగకపోవడంతో జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.. బి. ఆర్. ఎస్. పార్టీ పోరాటం తో కదిలిన అధికార యంత్రాంగం అక్రమంగా దాచిన ఇసుక డంప్ లను స్వాధీనం చేసుకున్నారు.కొన్ని దగ్గరలో ప్రభుత్వ ఆధ్వర్యంలో వేలం కూడా వేయడంతో ప్రభుత్వానికి ఆదాయం సమకూరింది.. ప్రజల పక్షాన ప్రజల అవసరాలకు ఇబ్బందులు ఏర్పడకుండా పోరాటం చేయటంలో బి. ఆర్. ఎస్. పార్టీ ఎప్పుడూ ముందుంటుంది. బి. ఆర్. ఎస్. పార్టీ పోరాటాన్ని మరియు సునీల్ రెడ్డి అండ తో కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఇసుక అక్రమ రవాణాను అనేక శీర్షికలతో కథనం ప్రచురితమైంది న్యూస్ చానల్ న్యూస్ పేపర్ల ద్వారా వెలుగులోకి తెచ్చి జిల్లాకు తెలిసేలా చేసిన మీడియా ప్రతినిధులకు బాల్కొండ బి. ఆర్. ఎస్. పార్టీ నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపింది.

# పేకాట రాయుళ్ళ అరెస్ట్

**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూన్ 27**

మండలంలోని కొత్తపల్లి శివారులో పేకాట ఆడుతున్న 7 గురు పేకాట రాయుళ్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు.వారి దగ్గరి నుంచి 10,350 రూపాయలను,ఐదు సెల్ ఫోన్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుధీర్ రావు తెలిపారు.

# గడ్కోల్ గ్రామంలో కప్పతల్లికి నీటితో స్నానం చేయించిన గ్రామస్తులు

**సిరికొండ, జూన్ 27 (ప్రజా జ్యోతి):**

మండలంలోని గడ్కోల్ గ్రామంలో గురువారం గ్రామాభివృద్ధి కమిటీ ,గ్రామ ప్రజలు కలిసి వర్షాలు కురవడం లేదని కప్పతల్లి ని కర్రకు కట్టి ఇంటింటికి వెళుతూ నీటితో స్నానం చేయించి పండగల జరుపుకున్నారు.గతంలో వర్షాలు కురువకపోతే పెద్దలు ఈ విధంగా కప్పను కర్రకు కట్టి కావడిలాగా మోస్తూ గ్రామంలో ఇంటింటికి,ప్రధాన వీధులలో వెళ్ళేవారని,మహిళలు బిందెలతో నీటిని తీసుకొనివచ్చి కావడి మోసేవారిని,కర్రకు కట్టిన కప్పను నీటితో తడిపి వర్షాలు బాగా కురువాలని మొక్కులు మొక్కేవారని,ఇప్పటికి ఆ ఆచారం అలాగే కొనసాగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు మామిడి రాములు,పాప గంగారెడ్డి,నర్సారెడ్డి గ్రామ ప్రజలు,యువకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ స్థలంను ప్రయివేట్ వ్యక్తులు కబ్జాచేస్తే ప్రజలతో బుద్ది చెప్పాలి

**గెస్ట్ హౌస్ కోసం కేటాయించిన స్థలంను కొట్టేయ్యడానికి రియల్టర్ల మాస్టర్ ప్లాన్**

**సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్. రమేష్ స్పష్టికరణ**





**సిరికొండ, జూన్ 27 (ప్రజా జ్యోతి):**
సిరికొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా గెస్ట్ హౌస్ నిర్మాణం కోసం కేటాయించిన ప్రభుత్వ స్థలంను, కొంతమంది ప్రయివేట్ వ్యక్తులు ఆక్రమించే ప్యాయత్నాలు చేస్తున్నారని,వారిని ప్రజలతో ఆందోళన చేవట్టి బుద్ది చెప్తాం అని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్. రమేష్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.....సిరికొండ మండల కేంద్రంలో భూములకు విలువ పెరగడంతో,ఎక్కడ ప్రభుత్వ భూములు, స్థలాలు ఉన్న గడ్డల్ల రియల్ ఎస్టేట్ వ్యాపారులు వాలి కబ్జా చేయడం ఇక్కడ జరుగుతుందని, అందులో భాగంగానే సిరికొండ లోని పోలీస్ స్టేషన్ ఎదురుగా గల ప్రభుత్వ స్థలం అందులో గెస్ట్ హౌస్ నిర్మాణం కోసం కేటాయించి శంకుస్థాపన సైతం జరిగినటువంటి ప్రభుత్వ స్థలమును కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారాలు కన్ను వేసి కబ్జా చేయాలని మాస్టర్ ప్లాన్ వేశారన్నారు. ఎప్పుడో పాత విషయాన్ని తెరపైకి తెచ్చి కొంతమంది వ్యక్తులను ముందు పెట్టి ఇట్టి స్థలంలో మొరం పనులు చేశారని, తెర వెనుక ఉండి రియల్ ఎస్టేట్ వ్యాపారులు చీకటి భాగోతానికి తెరలేపారన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇదే రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎంపీడీవో కార్యాలయంకు సంబంధించిన ప్రహరీ గోడను కూల్చి తమ ప్లాట్స్, భూములకు సంబంధించిన వాటికి రోడ్డు వేసుకునే ప్రయత్నం చేశారని ఇట్టివిషయంను ఆనాడు సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ (ప్రజాపంథా) ప్రధానంగా అడ్డుకొని, అఖిలపక్షముతో కలిపి పోరాడిన ఫలితంగా రియల్ ఎస్టేట్ వ్యాపారుల కుట్రలను అడ్డుకోగలిగామని ఆయన గుర్తు చేశారు. 10సంవత్సరాలనుండి బిఆర్ఎస్ పార్టీ అధికారములో ఉండడంతో మౌనంగా ఉన్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఇక మళ్లీ కబ్జా చేయడానికి ఎక్కడ ఎక్కడ ప్రభుత్వ భూములు, స్థలాలు ఉన్నాయో వెతికి మరి కబ్జాకు పూనుకుంటున్నారన్నారు. రూరల్ ఎమ్మెల్యే డాక్టర్.భూపతి రెడ్డి తక్షణమే కబ్జాదారుల నుండి ప్రభుత్వ స్థలమును పరిరక్షించి, అక్కడ మండల ప్రజల కోరిక ప్రకారం గెస్ట్ హౌస్ నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఎస్డిఎఫ్ నిధుల కింద 40లక్షలు 2022-23ప్రకారం గెస్ట్ హౌస్ నిర్మాణం కోసం నిధులను మంజూరు చేయగా, 2023 సంవత్సరం లో అప్పటి బిఆర్ఎస్ ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారని, కానీ నిర్మాణంలో మాత్రం విఫలమయ్యారన్నారు. ఇప్పటికైనా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్.భూపతి రెడ్డి కబ్జాదారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సంబంధం లేదని ప్రకటించి ఇట్టి ప్రభుత్వ స్థలమును తక్షణమే స్వాధీనం చేసుకుని గెస్ట్ హౌస్ నిర్మాణం కు పూనుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ డివిజన్ నాయకులు ఆర్. దామోదర్, జి. సాయరెడ్డి, మండల నాయకులు ఈ. రమేష్, కె. ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షం కోసం రైతుల ఎదురుచూపులు

**. తూతు మంత్రంగా వర్షాలు . రెండు కార్తెలు అయిపోయిన**

**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 27 :**
రావా రావా రావమ్మా... వానమ్మా అంటూ రైతులు ఎదురుచూపులు ఆకాశం వైపు చూస్తున్నాయి. రెంజల్ మండలంలో గత 15 రోజుల నుండి సుమారు రెండు రోజులకు మాత్రమే వర్షాలు కురిశాయి. మృగశిర కార్తె 15 రోజుల్లో కేవలం రెండు రోజుల్లోనే వర్షాలు కురిసాయి. ఆర్ద్ర కార్తె తరువాత ఒక రోజే వర్షం కురిసి వెళ్లిపోవడంతో నేటికీ 15 రోజులు నుండి 20 రోజుల వరకు అయినప్పటికీ వర్షాలు లేకపోవడంతో రైతులు దుక్కులు దున్నుకొని సిద్ధంగా ఉన్న వర్షం లేకపోవడంతో ఆకాశం వైపు ఎదురుచూపులు చూస్తున్నారు. వర్షాకాలంలో ఏదైనా బంగాళాఖాతం తో పాటు, అల్పపీడనలు ఏర్పడితే కానీ వర్షాలు సమృద్ధిగా కురిసే అవకాశం ఉంటుందన్నారు. పంటల సాగు ముందుకుపడే పరిస్థితి లేదని రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిజామాబాద్ జిల్లాలో ఆయామండలలో అక్కడక్కడ నామమాత్రంగానే వర్షాలు కురుస్తాయని అధికారులు తెలుపుతున్నారు. రెంజల్ మండలంలో సుమారు వర్షాలు లేకపోవడంతో రైతులు పంటలు పండించుకోవడానికి వెనకడుగు వేస్తున్నారు. బోరు బావుల వద్ద కూడా ఉన్న నీటితో ఎకరాల సాగు చేసేందుకు కష్టంగా ఉందని రైతులు అంటున్నారు. అక్కడక్కడ వరి నాట్లు వేసిన ఎండ వేడి తాపంతో పంటలకు కూడా నీరు బోరు బావుల నుండి సరైన మోతాదులో రాకపోవడంతో వేసిన రైతులు భయాందోళనకు గురవుతున్నారు. జూన్ నెల చివరి వరకు వర్షాలు కురగకపోతే పంటలు వేసేందుకు వెనుకంచ వేయక తప్పదని రైతులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. గత మే నెలలో వర్షాలు సమృద్ధిగా ఉన్నాయని అధికారులు తెలిపిన నాటి నుండి నేటి వరకు కూడా వర్షాలు లేకపోవడంతో, జూలై నుండి సెప్టెంబర్ వరకు వర్షాలు కురిసినట్లయితే పంటల నష్టం వాటిల్లుతుందని రైతులు తెలుపుతున్నారు. ఆకాశం వైపే రైతులు ఎదురుచూపులు కొనసాగుతున్నాయి.



# దేశ వ్యాప్తంగా జూలై 1వ తేదీ నుండి అమలు కానున్న నూతన చట్టాలను అమలు పరుచుటకు సంసిద్ధంగా ఉండాలి

**కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్**

**ప్రజాజ్యోతి కరీంనగర్ క్రైమ్:**
కరీంనగర్ పోలీస్ కమీషనరేట్లోని కాన్ఫరెన్స్ హాలునందు గురువారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా డీజీపీ రవిగుప్తా ఐపీఎస్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన చట్టాల అమలుకై ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫెరెన్స్ నందు పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తో సహా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నూతన చట్టాల అమలు పై పలు కీలక అంశాలను చర్చించారు. ఐపీసీ1860 కి బదులుగా భారతీయ న్యాయ సంహిత 2023. సి.ఆర్.పి.సి. 1973 బదులుగా భారతీయ నాగరిక్ సురక్షసంహిత 2023. ఇండియన్ ఎవిడన్స్ యాక్ట్ 1872 బదులుగా భారతీయ సాక్ష్య అధినియం 2023. లు అమల్లోకి రానున్నాయని రాష్ట్ర డీజీపీ రవి గుప్తా ఐపీఎస్ తెలిపారు. వీడియో కాన్ఫెరెన్స్ కార్యక్రమ అనంతరం పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి కమిషనరేట్ పోలీసు అధికారులతో పలు అంశాలపై చర్చించారు. జులై నెలనుండి జరగబోయే నేరాలకు మారిన చట్టాలకు అనుగుణంగా కేసులు నమోదు చేయాలన్నారు. అన్నీ పోలీస్ స్టేషన్ల ఎస్.హెచ్.ఓ. లు బాధ్యతతో విధిగా నూతన చట్టాలను అమలు చేయాలన్నారు. అమలు చేయబోయే నూతన చట్టాలపై ఏర్పడే సందేహాలను నివృత్తి చేసుకుంటూ సరైన సెక్షన్లను ప్రయోగించాలన్నారు. నేరస్థులు తప్పించుకొనుటకు వీలులేకుండా, భాధితులకు న్యాయం జరిగేలా పకడ్బందీగా నూతన చట్టాలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఎ. లక్ష్మీనారాయణ, ఏసీపీలు శ్రీనివాస్, నరేందర్, శ్రీనివాస్ జి , విజయకుమార్, కాశయ్య లతో పాటు జిల్లాలోని అన్ని విభాగాల ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐ వెల్ఫేర్ శ్రీధర్ రెడ్డి లు పాల్గొన్నారు.



# పనులను మరింత త్వరగా పూర్తి చేయాలి



**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 27 :**
అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను మరింత త్వరగా పూర్తి చేయాలని మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ సూచించారు. గురువారం రెంజల్ మండలంలోని బోర్గాం, అంబేద్కర్ నగర్ పాఠశాలలో జరుగుతున్నటువంటి పనులను ఆయన పరిశీలించారు. పాఠశాలలు ప్రారంభమై 15 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. నిధులు ఉన్నప్పటికీ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆయన సూచించారు. ఆయన వెంట పంచాయతీరాజ్ ఏఈ, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

# రోడ్డుపై కేజీవిల్ నడిపితే జరిమానా విధించాలి

**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 27 :**
రైతులు వరి నాట్లు వేసే సమయంలో ట్రాక్టర్ల కేజీవీలతో రోడ్లపై నడిపినట్లయితే జరిమానా విధించాలని మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీల కార్యదర్శిలకు జిల్లా ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు ఉత్తర్వులను ఎంపీడీవో అందజేశారు. రోడ్లపై కేజీవిల్ వాహనాలతో వెళ్లినట్లు కనిపిస్తే పంచాయతీ కార్యదర్శి తో పాటు సిబ్బంది కలిసి సుమారు 5000 రూపాయల వరకు జరిమానా విధించవచ్చన్నారు. ఎవరైనా ఎదురు తిరిగితే పోలీసులకు మరియు ఆర్ అండ్ బి శాఖకు మరియు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్కు ఫిర్యాదు చేసి పోలీస్ స్టేషన్కు వాహనాన్ని తరలించే అధికారం ఉందని అన్నారు.

# రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సన్మానం

**సిరికొండ, జూన్ 27 (ప్రజా జ్యోతి):**
మండల కేంద్రంలో గల కామధేను జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఇద్దరు 7వ ర్యాంకు సాధించడం జరిగిందని, రాష్ట్రస్థాయిలో 7వ ర్యాంకు సాధించిన జె. నవీన మరియు జె. అక్షయ ఎంపిసి లో 470 కి గాను 462 సాధించిన విద్యార్థులను నరేంద్ర గ్రూప్స్ ఆఫ్ ఇన్స్టూషన్స్ ఛైర్మెన్ శంకర్ , కామధేను జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పుప్పాల లక్ష్మీ నర్సయ్య మరియు అధ్యాపక బృందం కలిసి సన్మానించారు. అదేవిధంగా రాష్ట్రస్థాయి 13వ ర్యాంకు సాధించిన టి. విజయ 470 కి 455,15 వ ర్యాంక్ సాధించిన బి. శ్రీజ 470 కి గాను 453 మరియు 17 వ ర్యాంక్ సాధించిన కె జ్యోత్స్న 470 కి గాను 451 లను సాధించడంతో అభినందించారు. ఇట్టి విజయానికి దోహదపడిన అధ్యక బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పుప్పాల లక్ష్మీ నర్సయ్య మరియు అధ్యాపకులు నరేంధర్, ప్రశాంత్, శ్రీవాణి మరియు మౌనిక పాల్గొన్నారు.

